చంద్రబాబు అరెస్టు దుర్మార్గం : డిఎల్

ఖాజీపేట : ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో విలువలు పూర్తిగా దిగజారిపోయాయని, ముఖ్యమంత్రి జగన్ రాజకీయ విలువలను దిగజార్చారని మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును కేవలం కక్ష సాధింపు చర్యలో భాగంగా అరెస్టు చేశారన్నారు. ఆయన అరెస్టు చేయడం అన్యాయం అక్రమమన్నారు. చంద్రబాబు నాయుడు కేసుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని న్యాయశాఖ అధికారులు శిక్షలు విధించడం సరికాదన్నారు. చంద్రబాబు నాయుడు 73 ఏళ్ల వయసు ఉండటం వల్ల అనారోగ్య సమస్యలు ఉన్నాయని రిమాండ్ విధించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేవలం రాజకీయాలు కక్ష సాధింపు కోసం చేస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయలేదని ఆధారాలు లేకున్నా అరెస్టు చేయడం కక్ష సాధింపు చర్యల్లో భాగమేనన్నారు.

పాడికి ప్రోత్సాహం ఏదీ?

పాడి రైతుల ప్రయోజనార్థం గతం నుంచి అమలులో ఉన్న పథకాలు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. పాల ఉత్పత్తి పెరుగుదలతో పాటు రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. ఇప్పటికే గోకులం పథకం రద్దయింది. పశుగ్రాస క్షేత్రాలకు ఉపాధి హామీ నిధుల చెల్లింపు నిలిపేశారు. రాయితీపై అందించే పాతర గడ్డి పక్కన పడేశారు. ప్రస్తుతం పాడి బీమా పథకంలోనూ మార్పులు తెచ్చి ప్రీమియంలో కొంత భారాన్ని రైతుపై మోపాలని చూస్తున్నారు.

- కష్టతరంగా మారిన పశువుల పెంపకం
- కనుమరుగవుతున్న పాడి పరిశ్రమ
- ఖర్చు బారెడు... ఆదాయం మూరెడంటున్న రైతులు

ప్రజాశక్తి -చాపాడు

జిల్లాలో వ్యవసాయం తరువాత కీలకమైన రంగం పాడి పరిశ్రమ, సాగు గిట్టుబాటు కాని పరిస్థితుల్లో 60 శాతం మంది పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులతో పాటు పేద, మధ్య తరగతి ప్రజలు పాడి ద్వారా జీవనం సాగిస్తున్నారు. పాలను సేకరిస్తూ వాటిని పట్టణాలలోని గృహాలకు, హోటళ్లకు అందిస్తూ వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. పాడి పరిశ్రమ ద్వారా వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్న వీరికి ప్రభుత్వ సహాయం అంతంత మాత్రమే అని చెప్పవచ్చు.

తగ్గుముఖం పడుతున్న పాల పొంగు..

రాష్ట్రంలోనే పాల ఉత్పత్తిలో పేరుగాంచిన చాపాడు మండలం ప్రస్తుతం పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గాంధీ నగరంలో పశువుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతోంది. గతంలో ఈ గ్రామంలో అధిక పాల దిగుబడి సాదించడంతో అనేకమార్లు అవార్డు అందుకొంది. ప్రస్తుతం ప్రభుత్వం పాల సేకరణ కేంద్రాలు లేకుండా పోయాయి. వర్షాలు సరిగా పడకపోవడంతో పచ్చిగడ్డి సరిగా లభించడం లేదు. దాణా ఖర్చులు పెరిగాయని ధరలు పెంచాలని రైతులు కోరుతున్నారు. పశువుల దాణా, గడ్డి రేట్లు విపరీతంగా పెరగడంతో పశువుల పోషణ భారం అధికమై, పాడి రైతుల సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నది. 50 కిలోల పశువుల దాణా రూ.1600, ఎకరా వరిగడ్డి రూ.5వేల వరకు అవుతుండడంతో పాడి రైతులు చాలామంది వెనుకడుగు వేస్తున్నారు.

అందుబాటులోకి రాని అమూల్ సేవలు..

ప్రభుత్వం ప్రతి గ్రామంలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి పాలను సేకరించేందుకు కసరత్తు చేస్తున్నది. ప్రభుత్వం ఇప్పటికే పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పాడి పరిశ్రమకు సంబంధించిన వివరాలను సేకరించే కేంద్రాలను ఏర్పాటు చేసే చర్యలు చేపట్టారు. అమూల్ మిల్క్ యూనియన్ లిమిటెడ్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకొని పాల సేకరణ భవనాలు నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నది. 2020లో పాల సేకరణను ప్రారంభించి పులివెందుల లింగాల చక్రాయపేటలో పాలసీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పులివెందుల, లింగాల, చక్రాయపేట, సింహాద్రిపురం, వేముల, వేంపల్లి, తొండూరు, వీరపునాయనపల్లి, పెండ్లిమర్రి మండలాలలోని 152 గ్రామాల్లో పాల సేకరణ జరుగుతుంది. ప్రతిరోజు 13 వేల లీటర్లు సేకరిస్తున్నారు. మిగిలిన మండలాలలో నిర్వహణలో ఆలస్యం జరుగుతున్నది. పాడి పోషకులు, ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించక తప్పటం లేదు. మహిళా సంఘాల ద్వారా పాలసేకరణ చేపట్టేందుకు గతంలో కార్యాచరణ రూపొందించి విషయం తెలిసిందే. ప్రతి ఆర్‌బికె సమీపంలో ఉపాధి హామీ నిధులతో పాల సేకరణ కేంద్రాలను నిర్మించే ఏర్పాట్లు ముమ్మరం చేసి వదిలేశారు. జిల్లాలో 633 ఆర్‌బికెలు అందుబాటులో ఉన్నాయి. వీటి పరిధిలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి పాలను సేకరించాలని ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ప్రస్తుతం ప్రయివేట్ పాల కేంద్రాల నుంచి రైతులకు ఎలాంటి లబ్ది అందడం లేదు. పాడి రైతులకు ఖర్చులు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నారు.

పచ్చగడ్డి లేని పంట పొలాలు

తగ్గిన సేకరణ కేంద్రాలు..

గత ప్రభుత్వ ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ద్వాక్రా మహిళా సంఘాల ద్వారా జిల్లాలో 17 ప్రాంతాల్లో పాల సేకరణ కేంద్రాలు కొద్దిరోజులు నడిపి తర్వాత మూత వేశారు. ప్రయివేట్ కేంద్రాల ముందు నిలువలేక పోయాయి. ప్రయివేట్ పాల సేకరణ కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ప్రోత్సాహకం ఉండడంలేదు. గతంలో పాడి పశువులను కొనుగోలు నిర్వహణకు ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వాలు అందించేవి. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి పరిశ్రమకు ఎలాంటి ఆదరణ కనిపించడం లేదు. పాడి రైతుల కంటే పాల సేకరణ చేసే వారికే లాభాలు అధికంగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో ఒక రోజుకు లక్ష లీటర్ల వరకు పాల సేకరణ జరుగుతున్నది. ప్రయివేట్ వ్యాపారులు పాలు వెన్న శాతం ప్రకారం ధరలు నిర్ణయిస్తున్నారు. వారు మాత్రం మార్కెట్లో లీటర్ల ప్రకారం ధర నిర్ణయించి లక్షీ వ్యాపారంతో కాసులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం 10 వెన్న శాతం 10 వస్తే లీటర్ పాల ధర రూ.78 చెల్లిస్తున్నారు. వెన్న శాతం తగ్గితే రూ.50 నుంచి 60లు మాత్రమే రైతులకు అందుతున్నది. 1987లోనే మండల పరిధిలో ప్రభుత్వ రంగ ఆధ్వర్యంలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సభ్యుల ఆధ్వర్యంలో దీనితో ప్రతి గ్రామం నుంచి వేల లీటర్లు మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాల కేంద్రాలకు తరలించారు. తర్వాత కాలంలో ప్రయివేట్ పాల కేంద్రాల దాటికి ప్రభుత్వ కేంద్రాలు మూత పడ్డాయి. ప్రస్తుత ప్రభుత్వం నూతన పాల సేకరణ విధానం తీసుక వచ్చి తిరిగి పాత పద్ధతులు తీసుకరావాలన్న ఆలోచనలో ఉంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఆవులు, పశువులు ఉన్నాయి. అధికారికంగా ప్రతి రోజూ ఆరు లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతుంది. ఇప్పటికే జిల్లాలో పాల ఉత్పత్తులు అత్యధికంగా మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ఉన్నవి. ప్రయివేట్ కేంద్రాల నుంచి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పాలతో పాటు మజ్జిగ ఇతర ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలలో పాలను కొనుగోలు ఎప్పుడు చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు .ప్రభుత్వ ఆధ్వర్యంలో పాలసేకరణ కొనసాగితే పది రూపాయలు సంపాదించుకోవచ్చు అని పాడి రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

ప్రయివేటు పాల కేంద్రంలో పాలు పోస్తున్న మహిళా రైతులు

పేదల భూములకు పట్టాలివ్వాలి

- భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ డిమాండ్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఒంటిమిట్ట,పెండ్లిమర్రి మండలాల్లోని దళితులు, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు అసైన్‌మెంట్ కమిటీలో పట్టాలు మంజురు చేయాలని భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కడప ఆర్‌డిఒ కార్యాలయం ముందు ఒంటిమిట్ట, పెండ్లిమర్రి మండలాల భూములు సాగులో ఉన్న లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఒంటిమిట్ట, సిద్ధవటం, పెండ్లిమర్రి, మండలాల స్థానిక పేదలకు సెంటు భూమి అసైన్‌మెంట్ కమిటీలో ఇవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేల అను చరులకు, అనర్హులకు ప్రభుత్వ భూములను అప్పజెప్పారని విమ ర్శించారు. అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకో వాలని రెవిన్యూ అధికారులకు అనేక దపాలుగా ఆందోళన రూపంలో వినతిపత్రాలు ఇచ్చిన అధికారులు వాటిని విస్మరిం చడం దారుణమని పేర్కొన్నారు. ఎండ్లతరబడి పేదలు సాగులో ఉన్నప్పటికి అసైన్‌మెంట్ పట్టాలు మంజురుచేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీలో స్థానిక దళితులు,పేదలకు పట్టాలు మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ఒంటిమిట్ట రెవెన్యూ పొలంలో సర్వే నంబర్ 2050లో పేదలు భూములు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. పెండ్లిమర్రి మండలం పెద్దశెట్టిపల్లె రెవిన్యూ పొలం సర్వే నంబర్ 330లో యల్లటూరు, పెండ్లిమర్రి ప్రాంతాల ఎస్సీ, ఎస్టీలు రూ.4 ఖర్చు చేసి భూములనుసాగులోకి తెచ్చారని చెప్పారు. అటువంటి భూములకు పట్టాలు మంజూరు చేయటంలో నిర్లక్షం వహిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే సాగులో ఉన్న పేదలందరికి పట్టాలు మంజురు చేయలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్, ఉపాధ్యక్షులు నరసయ్య, సురేష్ బాబు, ఒంటిమిట్ట నాయకులు, రాము, హరి, పెండ్లిమర్రి మండల నాయకులు మల్లేశ్, ముత్తయ్య, అయ్యావారయ్య, పార్వతి, అమ్ములమ్మ, సుమతి పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ నారాయణ

హమాలీలకు దిగుమతి కూలిరేట్ల అరియర్స్ చెల్లించాలి

- బేవరేజ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

ధర్నాలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-కడప అర్బన్

హమాలీలకు దిగుమతి కూలి రేట్ల అరియర్స్ వెంటనే చెల్లించాలని బేవరేజ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఐఎంఎల్ గోడౌన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ సంఘాల, సప్లయర్స్ మధ్య దిగుమతి కూలీ రేట్ల ఒప్పందంలో భాగంగా 60 పైసలు చెల్లించే విధంగా ఒప్పందం కుదిరిందన్నారు. సప్లయర్స్ నేటికీ చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ నెల 19 లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిగుమతి ఆపి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. హమాలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, హమాలీ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘురామయ్య, సుబ్బారెడ్డి, కోశాధికారి రెడ్డిప్రసాద్, ఎన్.సుబ్బారెడ్డి, రామమోహన్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్ సుబ్బరాయుడు, నరేష్, మదన్, మనోహర్‌రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతే కాపు నేస్తం లక్ష్యం : జెసి

ప్రజాశక్తి - కడప

మహిళల ఆర్థిక ప్రగతే కాపు నేస్తం లక్ష్యమని జెసి గణేష్‌కుమార్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి కాకినాడ జిల్లా నిడిదవోలు బహిరంగ సభ నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా వైఎస్ఆర్ కాపు నేస్తం 4వ విడత లబ్ధి సాయం మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలునుండి జెసి జి.గణేష్ కుమార్‌తోపాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు గజ్జెల వెంకటలక్ష్మి, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా కమిషన్ జనరల్ సెక్రటరీ కె.ఉమామహేశ్వరి, పూసర్ల కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ టి.పి.వెంకట సుబ్బమ్మ, కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ అడపాల రామకృష్ణ, కో-ఆప్షన్ మెంబర్ రాజేశ్వరి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం స్థానిక విసి హాలులో.. వైఎస్ఆర్ కాపు నేస్తం ద్వారా జిల్లా వ్యాప్తంగా వరుసగా 4వ విడతగా 7,074 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.10,61,10,000ల మెగా చెక్కును గౌరవ అతిథులు, బిసి కార్పొరేషన్ ఇడి డాక్టర్ వి.బ్రహ్మయ్యలతో కలిసి జెసి గణేష్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జెసి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాపు నేస్తం ద్వారా అర్హులైన బలిజ కాపు సామాజిక వర్గ మహిళలు 100 శాతం లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు జీవనోపాధితో పాటు వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగు పడుతున్నాయన్నారు. అర్హత ఉండి లబ్ధి చేకూరడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబందిత సచివాలయాలలో గానీ లేదా సంబందిత శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో గానీ నేరుగా కలిసి తెలుపవచ్చన్నారు. ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు: 1902కు కాల్ చేసి తెలియజేయవచ్చన్నారు. కార్యక్ర మంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ, మెప్మా, డిఆర్‌డిఎ అధికారులు, సంబందిత సంక్షేమ శాఖాధికారులు, లబ్ధిదారులయిన బలిజ, కాపు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

సమస్యలుంటే డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకురండి : జడ్జి

ప్రజాశక్తి-కడప

ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) దృష్టికి తీసుకురావాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎం.ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం జడ్జి ప్రదీప్ కుమార్ మహిళా కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థను వివరించారు. పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జైలు అధికారులు, డాక్టర్, సిబ్బంది, మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

ఎపిఎన్ఆర్‌టిఎస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడప

గల్ఫ్ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఎపిఎన్ఆర్‌టిఎస్) సేవలు అభినందనీయమని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కమలాపురం పట్టణానికి చెందిన కటిక ఖాదర్‌బాష జీవన ఉపాధి కోసం కువైట్ వెళ్లారు. పని భారం ఎక్కువ కావడం ఇంట్లో భారీ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇండియాకు వెళ్లాలని ఎంతో బతిమాలిన పంపించలేదు. తన బాధను కుటుంబ సభ్యుల ద్వారా రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు హిదయత్‌కు తెలియచేస్తే స్పందించిన ఆయన కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెంటనే స్పందించి గల్ఫ్, కువైట్ కన్వీనర్లు బిహెచ్.ఇలియాస్, ముమ్మడి బాలిరెడ్డికి టెలిఫోన్ చేసి కటిక ఖాదర్ బాషా పరిస్థితి వివరించి వెంటనే ఇండియా పంపే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే వారు ఎపిఎన్ఆర్‌టిఎస్ రీజినల్ కో-ఆర్డినేటర్ షేక్ జాఫర్ అలీ ద్వారా స్పాన్సర్, మేనేజర్‌తో మాట్లాడి స్పాన్సర్ చేత టికెట్ దారి ఖర్చులకు డబ్బులు ఇప్పించి ఖాదర్‌బాషను వారం రోజుల్లో సురక్షితంగా ఇండియా పంపారు. కార్యక్రమంలో కువైట్ ఎపిఎన్ఆర్‌టిఎస్ ప్రొవిజినల్ కో-ఆర్డినేటర్ ఎన్.వి.సుబ్బారెడ్డి, కడప ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ అన్సర్, బాబు బాలయ్య, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : మంత్రి సురేష్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - చాపాడు

సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మైదుకూరులో శనివారం రూ.2.50 కోట్లతో నిర్మించిన మున్సిపాలిటీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు నిరంతరం సంక్షేమ పథకాలు అందుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. పథకాలు అందని వారికి జగనన్న సురక్ష పేరుతో అవసరమైన సర్టిఫికెట్లను మంజూరు అయ్యేలా చేశారని పేర్కొన్నారు. రైతులకు మహిళలకు అనేక కార్యక్రమాలతో లబ్ధి చేకూరేలా చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు తప్పు చేసిన చట్ట ప్రకారం జైలుకు వెళ్లిన టిడిపి వారు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం టిడిపిలో నాయకత్వ సమస్యలు ఏర్పడ్డాయన్నారు. నాయకత్వం కోసం బాలకృష్ణ, లోకేష్ మధ్య అంతర్యుద్ధం జరుగుతోందని పేర్కొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో మున్సిపాలిటీలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. వైసిపి పాలనలో రూ.67 కోట్లతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కడప నగర మేయర్ సురేష్ బాబు, వ్యవసాయ శాఖ ప్రధాన సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మునిసిపల్ కమిషనర్ రంగస్వామి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి : ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, తక్షణం కరువు జిల్లాగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి కోరారు. శనివారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్‌కి కడప ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో కేవలం 40 శాతం సాగు భూమిలో మాత్రమే విత్తనాలు వేశారని, అందులో కూడా అత్యధిక పంటలు ఎండుదశకు వచ్చాయని తెలిపారు. ఆగస్టులో రికార్డు స్థాయిలో వర్షాభావం నెలకొందని, దీని గురించి వాతావరణ శాఖ ముందస్తుగా హెచ్చరించిన ప్రభుత్వం తగు చర్యలు తీసు కోలేదని విమర్శించారు. పంటలు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలోనూ, పనులు పూర్తి చేయడంలోనూ నాలుగు సంవత్సరాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసి కెనాల్ కాలువకు నీరు ఎప్పటి వరకు అందుతుందో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగ సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పెండ్లిమర్రి రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బిసి సంఘం నాయకుల తొలగింపు అవాస్తవం

ప్రజాశక్తి-కడప సిటీ

కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజులను తొలగించారని జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని పూర్తి ఖండించారు. మంగళవారం కడప ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో బిసి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, ఉపాధ్యక్షులు కల్యా సుధాకర్ మాట్లాడుతూ వాస్తవానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడప జిల్లా కమిటీ తొలగించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు. కడప జిల్లా అధ్యక్షుడిగా బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోవింద నాగరాజులు కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. బిసి సంక్షేమ సంఘంలో సభ్యుల మధ్య బేధాభిప్రాయాలు, పొరపొచ్చాలు ఉన్నప్పటికీ అందరం కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరిపైనా వ్యక్తిగతంగా ద్వేషం లేదని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ముందుకు వెళుతున్నట్లు నాగరాజు, లింగమూర్తి స్పష్టం చేశారు.

ఇ-క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-అట్లూరు

పంట లేకున్నా ఇ-క్రాప్‌లో పంట నమోదు చేసినట్లయితే ఉంటాయని బద్వేల్ సహాయ వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కమలకూరు, నారాయణపేట, రైతు భరోసా కేంద్ర పరిధిలోని కాటంవారిపల్లిలో ఇ-క్రాప్ బుకింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు మందపల్లి కుమార్‌తో కలిసి ఆయన ఉప్పతి సుబ్బారెడ్డి, షేక్ అటెల్ సాహెబ్, మన్నెం పాండు రంగరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆదిలక్షుమ్మ పొలాలను పరిశీలించారు.

కెఎస్ఆర్ఎం అధ్యాపకుడికి ఉత్తమ ఇంజనీర్ అవార్డు

ప్రజాశక్తి-కడప సిటీ

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ టి.కిరణ్ కుమార్ ఉత్తమ ఇంజనీర్ అవార్డుకు ఎంపికయ్యారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఇటు అకడమిక్, పరిశోధనా రంగాలలో విశేష కృషి గావించినందుకుగాను 2022-23 విద్యాసంవత్సరానికి గాను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ చాప్టర్ వారు ఇంజనీర్స్ డే సందర్భంగా అవార్డును ప్రధానం చేశారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెంచిందని అవార్డ్ గ్రహీత డాక్టర్ టి.కిరణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అమరనాథ్‌రెడ్డి, తోటి సహచర సిబ్బంది, వివిధ విభాగాల అధ్యాపక సిబ్బంది, అభినందనలు తెలిపారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ చాప్టర్ హానరోరి సెక్రటరీ నరేంద్రరావు, ఛైర్మన్ ఎన్.బ్రహ్మానందరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కిరణ్‌కుమార్

పోలీసుస్టేషన్లలో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కమలాపురం/సి.కె.దిన్నె, వల్లూరు

కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం, చింతకొమ్మదిన్నె, వల్లూరు, వీరపునాయునిపల్లె, పెండ్లి మర్రి పోలీసుస్టేషన్లను ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసాం ఘిక కార్యక్రమాలు, సంఘ విద్రోక చర్యలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు, పాఠశాలలో పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, బాల్య వివాహాలు, దిశా యాప్, మహిళలపై జరిగే నేరాలు, ప్రజలకు అవగాహన సదస్సులు, నిర్వహించాలని సూచించారు. నేరాలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పోలీసులకు తగిన, సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కడప డిఎస్‌పి ఎం.డి.షరీఫ్, కమలాపురం సిఐ బి.రామకృష్ణారెడ్డి, ఎస్ఐ చిన్న పెద్దయ్య, కడప రూరల్ సిఐ విజయ భాస్కర్‌గౌడ్, సి.కె.దిన్నె ఎస్ఐ అరుణ్‌రెడ్డి, పెండ్లిమర్రి ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి, వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న, వీరపునాయునిపల్లె ఎస్ఐ కుళాయప్ప, పోలీసులు పాల్గొన్నారు.

కమలాపురం స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ఎస్‌పి

ప్రత్యామ్నాయమే!

ప్రజా'దృష్టి'

చి'వరి'కి ప్రత్యామ్నాయమే శరణ్యమని తేలిపోయింది. శుక్రవారం కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టరేట్లలో నిర్వహించిన జిల్లా సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో ఖరీఫ్ కథ కంచికి చేరింది. పొరుగు రాష్ట్రమైన కర్నాటకలోని తుంగభద్ర, రాష్ట్రంలోని శ్రీశైలం రిజర్వాయర్లకు వరదలు రాలేదని, సదరు జలాశ యాల్లో ఆశించిన మేర నీటి నిల్వలు పెరగకపోవడంతో ఆయకట్టుకు నీటిని విడుదల చేయడానికి అవకాశం లేకపోవడంతో సాగునీటిని విడుదల చేయడం లేదని సమీక్షా సమావేశాలు తేల్చాయి. ఇటు వంటి పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని వర్షాభావం పరిస్థితులను ఏకరువు పెట్టడానికే సమావేశం పరిమితం కావడం ఆందోళన కలిగించింది. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మండలాల్లో కరువు తాండ వం చేస్తోంది. ఈ మేరకు పలు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు వార్తలు వస్తున్నాయి. రాష్ట్రంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన అన్నమయ్య, కడప జిల్లాల్లో కరువు మండలాల గురించి మాట మాత్రంగానైనా ప్రస్తావన చేయకపోడం విస్మయాన్ని కలిగించింది. వ్యవసాయ సలహాదారులు హాజరైన సమావేశాల్లో కరువు మండలాల గురించి ప్రస్తావన లేకపోవడం తీవ్ర అసంతృప్తిని కలిగించింది. ఒకవైపు ఎపి రైతు సంఘం జిల్లా లోని కరువు పీడిత మండలాల్లో పర్యటిస్తూ కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది. ఇటువంటి కరువు పీడిత డిమాండ్లను కూడా పట్టించుకునే స్పృహలో లేకపోవడం ఆందోళన కరం. ఇటువంటి తీవ్ర కరువు పీడిత పరిస్థితుల్లో నిర్వహించిన సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో సలహాదారులుగా ఉన్న నాయకులకు కరువు మండలాలు గురించి పట్టకపోవడం గమనార్హం. జిల్లా వ్యవ సాయశాఖ, సిపిఓ వంటి అధికారులైన సమావేశాల దృష్టికి తేవాల్సి ఉంది. సలహాదారులు కరువు మండలాల విషయంపై చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొని ఉంటే బాగుండేది. జిల్లా రైతాంగానికి కూడా కొంత ఉపశమనం కలిగి ఉండేది. ఎటువంటి కనీస ప్రయత్నం చేయకుండా మొక్కుబడిగా సమీక్షా సమావేశాలను నిర్వహించడం దేనికనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. కేవలం ప్రత్యామ్నాయ పంటల సాగు పరిస్థితుల్ని గురించి ప్రస్తావించడా నికైతే ప్రకటన జారీ చేస్తే సరిపోయే దానికి జిల్లా సాగునీటి సలహా, వ్యవసాయశాఖ సలహా మండలి సమావేశాల పేరుతో జిల్లాలోని ఉన్నతాధికారులు, సలహాదారులు హడావుడిగా ఒకచోట సమావేశమై స్పష్టమైన నిర్ణయాల్ని తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగించింది.

-ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఆత్మహత్యల్లేని దేశాన్ని నిర్మించాలి

- ఎస్ఐఇఎఫ్ చైర్మన్ డాక్టర్ శ్యాముల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న అధ్యాపకులు

ఆత్మహత్యలు లేని దేశంగా నిర్మించాలని ఎస్ఐఇఎఫ్ చైర్మన్ డాక్టర్ శ్యాముల్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో శనివారం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులకు ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సహకారంతో లైఫ్ ఈస్ ప్రిసియస్–వ్యాలు ఇట్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో వచ్చే కష్టాలు, బాధలకు భయపడి ఆత్మహత్యలు చేసుకోకుండా ధైర్యంగా నిలబడాలన్నారు. ప్రొఫెసర్ వసుంధర, మెకానికల్ విభాగ అధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగ అధిపతి ప్రొఫెసర్ శేష మహేశ్వరి, అధ్యాపకులు పవన్‌కుమార్, రాజేష్, ప్రదీప్‌కుమార్, రఫీ, ఓబులేసు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబును అరెస్ట్ చేయడం అక్రమం, అన్యాయమని టిడిపి మం డలశాఖ అధ్యక్షుడు తిప్పి రెడ్డి లక్ష్మిరెడ్డి తెలిపారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ మైదుకూరులో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో శనివారం ఖాజీపేట మండల టిడిపి నాయకులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కూర్చు న్నారు. కార్యక్రమానికి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్ర మంలో ముస్లిం మైనారిటీ నాయకులు సిద్దారం ఖదీరుల్లా, జెండాల మహ బూబ్ బాషా, కమలాపురం ఫరూక్ అహ్మద్, కమలాపురం గౌస్ మోహిద్దీన్, ప్రతాపరెడ్డి, వీరయ్య, దాసరి శ్రీనివాసులు, తుట్టే రాము యాదవ్, కొంగాని వెంకటసుబ్బయ్య యాదవ్, జానకిరామ్, పిచ్చి నాయుడు, హబీబ్, హరినాథ్ రెడ్డి, గోవిందు సుబ్బయ్య, మిల్లు శీను, జనసేన ప్రతినిధులు మద్దతుగా టిడిపి నాయకులతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జమ్మల మడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో శనివారం ఎర్రగుంట్ల టిడిపి నాయకులు కూర్చున్నారు. నాయకులకు భూపేష్‌రెడ్డి దీక్షా శిబిరం వద్ద సంఘీభావం తెలిపారు. శిబిరంలో ఎర్రగుంట్ల టిడిపి నాయకులు బయపురెడ్డి, రమేష్ రెడ్డి, సంజీవరెడ్డి, సుంకర నాగేశ్వరరావు, రాజారెడ్డి, నరసింహారెడ్డి, సేట్, కొండారెడ్డి, అబ్దుల్, మాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** చంద్రబాబు అక్రమ అరెస్టు, టిడిపి శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా శనివారం స్థానిక టిబి రోడ్డులోని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో రాజుపాలెం మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి దీక్ష చేప ట్టారు. దీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు, మాజీ సర్పంచు సానా వెంకట సుబ్బారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, కడప పార్ల మెంటు రైతు కార్యదర్శి ముదిరెడ్డి పద్మనాభరెడ్డి, పూడూరు శ్రీనివాసులురెడ్డి, కులూరు మాజీ సర్పంచు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సహదేవరెడ్డి, గోపిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచు వెంగళయపల్లె, గోపిరెడ్డి రామనాథరెడ్డి, పర్లపాడు చౌరెడ్డి, గోపల్లె పద్మావతమ్మ, రామతులసమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును దురుద్దేశంతో అక్రమ అరెస్టు చేశారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న దీక్షలో భాగంగా మూడోరోజు తొండూరు మండలం రిలే దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తొండూరు మండల నాయకులు శివమోహన్‌రెడ్డి, పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ముసంరెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి, హక్కులు గారి విజయ్‌కుమార్ రెడ్డి, సాయితేజ రెడ్డి, గంగాధర్ రెడ్డి ఉన్నారు. **చక్రాయపేట :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బెయిల్‌పై బయటికి రావాలని మండలంలోని టిడిపి నాయకులు శనివారం నాగులగట్టుపల్లె నుండి గండి క్షేత్రానికి పాదయాత్ర నిర్వహించారు. మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సంఘీభావం తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి అశోక్, చంద్ర, బలే మంజులురెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బరామయ్య, బిటిపల్లి అమర, దాసరి ఆంజనేయులు, సిరిశెట్టి వెంకటరమణ, పరమేశ్వర, పూర్ణ, కిషోర్, రవీంద్రారెడ్డి, లోమడ రవీంద్ర, లోమడ గణేష్, దేశాయి గంగిరెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, శేఖర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావాలని చేపట్టిన పాదయాత్రకు వేంపల్లె టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. వేముల మండలం నుండి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వేముల నుండి గండికి పాదయాత్ర చేపట్టారు. వీరికి టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. **ఖాజీపేట :** ఎలాంటి సాక్షాధారులు చూపకుండా, నిరూపించకుండా చంద్రబాబును అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపడం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనని టిడిపి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు మహిళా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు రెడ్యం లక్ష్మీ ప్రసన్న, సీనియర్ నేత రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచు రెడ్యం అరుణాదేవి దుంపలగట్టు దళితవాడ ఆడపడుచుల నేతృత్వంలో రెండు గంటల పాటు నిరసన దీక్ష చేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు సాధించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ప్లేస్‌మెంట్ అధికారి అరవింద్ తెలిపారు. శనివారం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అభినం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఆర్ట్స్ కళాశాలలో నిర్వ హించిన జాబ్‌మేళాలో 37 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు చెప్పారు.

అవసరమైన రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అవసరమైన రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. స్థానిక 1వ వార్డు జయమ్మ కాలనీలో శనివారం వారు పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు వి.రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, వైసిపి నాయకులు రామమోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజేష్, పకృద్దీన్, దాదా వల్లి, రఫీ, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కారం

ప్రొద్దుటూరు : మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రెండు అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కారం నిర్వహించారు. స్థానిక శ్రీ అమ్మనాన్న వృద్ధాశ్రమానికి చెందిన పాలాది సంజమ్మ అనారోగ్యంలో మృతి చెందింది. ఆశ్రమ నిర్వాహకులు ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్షణ్‌ను సంప్రదించగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శీను (40) అను వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా ఫౌండేషన్ నిర్వాహకులు అంతిమసంస్కారం చేశారు. కార్యక్రమంలో కృపఅగ్నిషారూన్ ట్రస్ట్ చైర్మన్ పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్‌బాబు, భార్గవ్‌సాయి, సుబహాన్, తిరుపాల్, విజయ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి

ప్రజాశక్తి - అట్లూరు

వెంకటసుబ్బయ్య (ఫైల్ ఫొటో)

సిద్ధవటం ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఎసిఎన్ రిపోర్టర్ దాసరి వెంకటసుబ్బయ్య(50) మృతి చెందాడు. శనివారం సిద్ధవటం నుండి కడపకు వెళ్తుండగా 11వ బెటాలియన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వెంకట సుబ్బయ్య మృతి చెందారు. మృతుడు గతంలో ప్రజాశక్తి రిపోర్టర్‌గా సిద్ధవటంలో పనిచేశారు. గాయపడిన మరో వ్యక్తిని కడప రిమ్స్‌కు తరలించారు.

కుందూ వెంట.. పచ్చని పొలాలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో అన్నవరం గ్రామం నుండి చిన్నగురువలురు గ్రామం వరకు దాదాపు 10 కిలోమీటర్ల మేర కుందూ నది ప్రవహిస్తుంది. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. రాజోలి ఆనకట్ట వద్ద ఎత్తు ఎక్కువగా లేకపోవడంతో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూ నదిలో నీటి ప్రవాహం ఉంటుంది. ఈ నీటి ఆధారంగా ఫిల్టర్లు, ఐడిసి పథకాల ద్వారా రైతులు పంటలకు సాగు నీటిని పొందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పసుపు, వరి, చెరకు తదితర పంటలను రైతులు సాగు చేస్తూంటారు. ఈ నది తీర ప్రాంతంలో అన్నవరం, మడూరు, చియ్యపాడు, చాపాడు, ఖాదర్‌పల్లె, సీతారామపురం, అల్లాడుపల్లె, శ్రీరాములపేట, పెద్ద గురవలూరు, చిన్న గురువలూరు, కుచ్చుపాప గ్రామాల పరిధిలో 12 వందల ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి సాగులో ఉంది. ఈ ఏడాది కెసి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో ఆరుతడి పంటల సాగుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం కుందూ తీర ప్రాంత గ్రామాల్లో పచ్చని పొలాలతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

కుందూ నది ప్రాంతంలో శోభిల్లుతున్న పంటలు

కుటీర పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఎపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ ద్వారా కుటీర పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేస్తున్నారని, వాటిని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సాహించాలని జడ్‌పిటిసి రవి కుమార్‌రెడ్డి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిపి లక్ష్మి గాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ ప్రధానమంత్రి–సూక్ష్మ ఆహర శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ ద్వారా 35 శాతం సబ్సిడీతో ప్రజలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనేందుకు రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుతో కుటుంబ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. తాగునీటిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమేష్ మాట్లాడుతూ రూ.6 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. పాపాఘ్ని నది నుండి తాగునీరు అందించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జడ్‌పిటిసి ఎఇని ప్రశ్నించారు. సంపు పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ వాటర్ స్కీం సిబ్బంది నిర్లక్ష్యంతో ఆయా ప్రాంతాలకు సరఫరా అయ్యే పాపాఘ్ని నది నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ఎంపిటిసి సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. జగనన్న కాలనీలో నీటి వసతిలేక లబ్ధిదారులు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకొంటున్నారని ఎంపిటిసి సభ్యులు భారతి, కటిక చంద్ర, రహంతుల్లా ఖాన్ ఫిర్యాదు చేశారు. అధికారులు అందరూ కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు ఇక్రాప్ చేసినట్లు ఎఒ రాజేంద్రప్రసాద్ చెప్పారు. వేంపల్లె మండలానికి 4000 తారుమారు పట్టాలు కావాలనే తీర్మానాన్ని జిల్లా అధికారులకు, పులివెందుల ఒఎస్‌డికి ప్రతిపాదనలు పంపాలని రవికుమార్‌రెడ్డి ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డిని కోరారు. రైతు భరోసా కేంద్రాల్లో రెడ్ పొటాష్ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఎంపిటిసి శంకర్‌రెడ్డి కోరారు. 1500 క్వింటాళ్ల శనగలు కావాలని ప్రతిపాదనలు పంపినట్లు ఎఒ చెప్పారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్నం పూట నిద్రలోకి జారుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై తనిఖీలు చేపట్టాలని ఎంపిడిఒ, ఎంఇఒలను జడ్‌పిటిసి కోరారు. వైద్యం, ఉపాధి, ఐసిడిఎస్, పౌరసరఫరా, ఇళ్ల నిర్మాణం, రోడ్లపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసిలు పద్మా జయలక్ష్మిదేవి, కొండయ్య, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కళ్యాణి, సర్పంచులు లక్ష్మి పావని, మధు ప్రభాకర్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ సుకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఎఇ వెంకట రమణయ్య, పిఆర్ ఎఇ శ్రీనివాసులు, గ్రామ సచివాలయ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు అండ.. వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రైతులకు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని వైసిపి తొండూరు మండల ఇన్‌ఛార్జి వైయస్ మధు తెలిపారు. పులివెందుల మార్కెట్ యార్డులో శనివారం చీనీకాయల మండీని మధు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ప్రారంభించారు. యార్డ్ ఆవరణలో మనోహర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి ఆధ్వర్యంలో చీనీ రైతుల కోసం శ్రీనివాస చీనీ కాయల మండీని ఏర్పాటు చేశారు. ప్రారంభ అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు మంచి చేయాల ఆలోచనతోనే ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో దళారీలు రైతుల ద్వారా చీనీ కాయల కొనుగోలు చేసుకొని సూట్ అనే విధానాన్ని తీసుకువచ్చి రైతన్నకు మేలు లేకుండా ఇబ్బందులు పడుతూ ఉండేవారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి సలహాతో ప్రతి పల్లెలో మొబైల్ ప్రచారం నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించామన్నారు. పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి సూచనలతో ఉద్యాన శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, చీనీ వ్యాపారస్తులందరూ కలిసి సూట్ లేకుండా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. గ్రేడింగ్ పద్ధతిని అవలంభించాలన్నారు. తద్వారా ప్రతి రైతు తమ చీనీ కాయలను గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డ్‌కు తీసుకురావలసిందిగా తెలిపారు. ఆదివారం, సోమవారం వినాయక పండగ సందర్భంగా చీనీ కాయల మార్కెట్ రెండు రోజులు సెలవు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఆజాద్, హార్టికల్చర్ అధికారి రాఘవేంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ సిబ్బంది, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

చీనీ మండి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైఎస్ మధు

మానవ చర్యలే ప్రకృతికి నష్టం

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పరిరక్షణ అవగాహన ర్యాలీ నగరంలో నిర్వహించారు. ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, తరిగిపోతున్న వనరుల దృష్ట్యా ఓజోన్ పొర క్షీణతకు గురి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రవిశేఖర్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై.సావిత్రి, ఎ. నాగరాజు, శివరామకృష్ణ, అధ్యాపకులు నాగేంద్ర కుమార్, నాగేశ్వరరెడ్డి, నారాయణరావు, మహేష్, సురేష్, రాజశేఖర్ రెడ్డి, తిలక్, బోధినేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** మానవ చర్యలే ప్రకృతిని అధికంగా నష్ట పరుస్తున్నాయని నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కో–ఆర్డినేటర్ కె.వి.విజయ్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రూరల్ పరిధిలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 3నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఓజోన్ పొర సంరక్షణ అంశంపై డ్రాయింగ్ పోటీలు, పర్యావరణ రహిత వినాయకులను మట్టితో తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విజయ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మనం చేసే ప్రతి పని పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుందనే స్పృహ అందరిలో ఉండాలన్నారు. అప్పుడే ఓజోన్ పొరకు నష్టం వాటిల్లదన్నారు. సేంద్రియ ఉత్పత్తులు, పర్యావరణ హిత వస్తువులను కొనాలని, ఎసిల వాడకం తగ్గించాలన్నారు. లెడ్ బల్బులు వాడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు చాంద్‌బాషా, కవిత, ఖాజాపీర్, వెంకట సుబ్బయ్య, కృష్ణవాసులు, తిరుపేలయ్య, విమల పాల్గొన్నారు. **కమలాపురం :** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద చెప్పలిలో ఓజోన్ సంరక్షణ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు ఎ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గొడుగు ర్యాలీని ప్రారంభిస్తూ ప్రధానోపాధ్యాయులు భూమాతకు గొడుగు ఓజోన్ పొర దానిని సంరక్షించవలసిన బాధ్యత అందరిదీ అని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కో–ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ ప్రసాద్, ఎ బాబు, ప్రసన్న లక్ష్మి, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, రాజశేఖర్‌రెడ్డి, చదువులబాబు, సునీల్ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్ :** ఓజోన్ పొర పరిరక్షణ మానవాళికందరికీ రక్షణ అని వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫౌండర్ రామానుజులు అన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ఈ పాఠశాలలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యార్థులు ప్లకార్డులు, ఫ్లెక్సీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఓజోన్ ఈజ్ నాట్ ఏ లేయర్, ఇట్స్ ఏ ప్రొటెక్టర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లికార్జున, వైస్ ప్రిన్సిపల్ హరిదాసు, క్యాంపస్ ఇన్‌ఛార్జి కేశవరాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న మాట్లాడుతూ భూమి మీద ఉన్న జీవరాశి మనుగడకు ఓజోన్ పొర ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జెవివి మండల ప్రధాన కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడడం వల్ల భూమిపై ఉన్న ప్రాణులకు చర్మ, క్యాన్సర్లు, శుక్లాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పారిశ్రామిక శిక్షణా సిబ్బంది అప్పలనాయుడు, నాగేశ్వరరావు, అక్బర్, విద్యార్థులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** ప్రపంచ ఓజోన్ డే సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్), స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా విద్యా సంస్థల్లో ఓజోన్ పొరపై ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓజోన్ పేరు ఆకారంలో వినూత్నంగా విద్యార్థులు ప్రదర్శన చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాల నుండి ర్యాలీని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, పిఆర్ఓ డాక్టర్ బాలనారాయణ, బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగూర్ బాబు, ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, కళాశాలల అధ్యాపకులు, పాల్గొన్నారు.

వడ్డెరల మేధోమదన సదస్సును విజయవంతం చేయండి

మాట్లాడుతున్న సంఘ అధ్యక్షులు వరప్రసాద్

పులివెందుల రూరల్ : గ్రేటర్ రాయలసీమ వడ్డెరల మేధోమదన సదస్సును విజయవంతం చేయాలని పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ వల్లపు వరప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం పులివెందుల విజయగార్డెన్‌లో గ్రేటర్ రాయలసీమ వడ్డెర మేధోమదన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థుల, కార్మిక నాయకులతో వడ్డెర సామజిక వర్గం ఎదుర్కొంటున్న విద్యా, వైద్య, ఆరోగ్య, సామజిక, ఆర్థిక, సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, చంద్రమౌళి, కొండయ్య, శ్రీను, కిషోర్ పాల్గొన్నారు

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

చాపాడు : ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకటసుబ్బయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. మైదుకూరు పురపాలక కార్యాలయ ప్రారం భానికి విచ్చేసిన ఆయనను కలిసి పలు ఉపాధ్యాయ సమస్యలను తెలుపుతూ వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు జి.రామ మోహన్, ఆనంద్, సురేంద్ర నాయక్ పాల్గొన్నారు.

30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

చక్రాయపేట : ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష (మెడికల్ క్యాంపు) శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న మారెళ్ళమడక, అక్టోబర్ 3న కుప్పం, 5న కల్లూరుపల్లె, 6న మహాదేవపల్లె, 7న నెరుసుపల్లె, 9న చిలేకంపల్లి, 10న కే ఎర్రగుడి, 11న గడ్డంవారిపల్లె, 12న ఎర్రబొమ్మనపల్లె, 13న సురభి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

IN THE COURT OF III Addl JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 213/2022
Panjab National Bank, A.P.Tourism Complex, Opp.SP Banglow, Kadapa City. **...Plaintiff**
Vs
U.Bhaskar Reddy, S/o U.Nagi Reddy, D.No. 39/406-1-12, Vivekananda Nagar, Kadapa City. **...Defendant**

నోటీసు

పై నెంబరులో వాది, ప్రతివాదిపై, బాకీ నిమిత్తమై దావా దాఖలు చేసివున్నారు. ప్రతివాది నోటీసుకు గాను వాయిదా 6.10.2023 తేదీకి వున్నది. ప్రతివాదికి ఆక్షేపణ లున్న ఎడల, పై కోర్టులో ఉదయం గం.10.30లకు వాయి దాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

కడప. 16.9.2023.

జి. వెంకటేశ్వరరెడ్డి
వాదితరపు అడ్వకేటు.

ఎర్రగుంట్లలో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల నగర పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజలు పారిశుధ్య ప్రమాణాలు పాటించాలన్నారు. ఇంటి నుండి వచ్చు చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు అందించాలని, ప్లాస్టిక్ విని యోగాన్ని నిషేధించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు కుమార్, ఆర్ఒ గంగిరెడ్డి, మెప్మా సిఒలు వసంత్‌కుమార్‌రెడ్డి, ప్రజ్యోత్, మున్సిపల్ సిబ్బంది, వైసిపి నాయకుడు రామచంద్రారెడ్డి, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

వైసిపి జెసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా నాగేంద్రారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి జెసిఎస్ కడప జిల్లా కో–ఆర్డినేటర్‌గా ప్రొద్దుటూరు రూరల్ కల్లూరు గ్రామానికి చెందిన కల్లూరు నాగేంద్రారెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు నియామక ప్రతిపాదనల జాబితాలో నాగేంద్రారెడ్డి పేరును పార్టీ జాతీయ అధ్యక్షులు ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆమోదం పొందిన నేపథ్యంలో శుక్రవారం నియామకం జరిగింది. సందర్భంగా కల్లూరు నాగేంద్రారెడ్డి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి మంత్రంగా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యువకుల్లో రాజకీయ చైతన్యం నింపుతామన్నారు.

ఉపాధ్యాయుడిపై ఎఇఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - వేంపల్లె

పాఠశాలకు సక్రమంగా హాజరుకాని ఉపాధ్యాయుడిపై విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఎఇఒకు ఫిర్యాదు చేశారు. వేంపల్లెలోని రాజారెడ్డి నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసేందుకు ఎంఇఒ–2 స్టాలిన్ ఐజాక్ వెళ్లగా.. ఆ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయుడు రఘురాములు మద్యం సేవించి విధులకు హాజరవుతారని ఫిర్యాదు చేశారు. పిల్లలకు చదువు చెప్పకుండా మద్యం తాగి కుర్చీలో నిద్రపోతాడని తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ఉపాధ్యాయుడిని ప్రశ్నించిన తల్లిదండ్రులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఉపాధ్యాయుడ్ని వెంటనే విధుల నుంచి తొలగించి, మరొకరిని నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పాఠశాల తనిఖీ సమయంలో ఉపాధ్యాయుడు రఘురాములు సెలవులో ఉన్నారు. రికార్డులు తనిఖీ చేసి తోటి ఉపాధ్యాయుడితో చర్చించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఇఒ హామీ ఇచ్చారు.

బిసిల స్వతంత్ర సమర ఉద్యమానికి శ్రీకారం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి మరో స్వాతంత్ర్య సమర ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమబోయిన గురుమూర్తి యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి జిల్లా తలకొన ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఎపి శాఖ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి ఎనిమిది వాహనాల్లో బిసి ముఖ్యనాయకులు హాజరయ్యారని తెలిపారు. బిసిలకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 80సీట్లు, పార్లమెంటుకు12 సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పుడు మేల్కొనకపోతే భావితరాల వారు మనలను క్షమించరని తెలిపారు. వివిధ పార్టీల నాయకులు తమ పార్టీలకు రాజీనామాలు చేసి అయినా ఉద్యమ స్ఫూర్తిని నింపాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ లాకా వెంగళరావు, రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలగాల నూకానమ్మ, జాతీయ కన్వీనర్ నాగేశ్వరావు, రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు వచ్చారన్నారు.

వైభవోపేతంగా గణపతి ఉత్సవాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈ ఏడాది వైభవోపేతంగా గణపతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీ గణపతి మహోత్సవ కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం శివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన 25 ముఖాలు, 50చేతులు కలిగిన పంచవింశతిముఖ మహాగణపతిని 18న చవితి పండుగరోజు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం లాగే విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు చంద్రగుప్త, సంయుక్త కార్యదర్శి రాంపుల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోనా ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ముద్దనూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం ప్రధానోపాధ్యాయులు రాజబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. 250 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొన్నట్లు మండల కో ఆర్డినేటర్ మాధవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇజ్రాయేల్, దేవిక, నాయుడు, యోగ మాస్టర్ రాంకుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఉప అధికారి డాక్టర్ శివప్రసాదరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రారంభించారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటి సభ్యుల ఆరోగ్య వివరాలను సేకరించారు. అనారోగ్య బారిన పడిన వారిని గుర్తించి కేటాయించిన ప్రత్యేక శిబిరంలో వైద్య సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సిఒ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE MACT CUM 3 ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
OP. No. 2910 OF 2018
BETWEEN:-
Jogu Shankar Lingam @Jogu Shankar ...Petitioner
AND
Narayana Educational Society and others ...Respondents
To,
Y.Subramanyam Raju S/o Y.Chennam Raju Aged Major, Occ:Driver, R/o H-No. 1/87, Kummarapally, Galiveedu, Kadapa Dist, A.P. ...Respondent No.2

NOTICE

Please take notice, that the above named petitioner has filed the above OP for claiming compensation. The above said case is posted on **31-10-2023** at **10.30** AM for your appearance. Therefore you are directed to appear before the above Hon'ble court either in person or through an advocate, if you fail to appear on the said date and time the matter will be decided in your absence as per law.

By order of the court
K.HARI MOHAN REDDY
ADVOCATE
Plot no 7, Shivaganga colony
L.B.Nagar, Hyderabad.
Cell: 9848053128